ప్రజాశక్తి
మంగళవారం 26 ఆగస్టు 2025
5
అనంతపురం

కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న వికలాంగులు

డిఆర్‌సి సమావేశంలో పాల్గొన్న మంత్రులు టిజి.భరత్, పయ్యావుల కేశవ్ తదితరులు

ఎరువులు ఎక్కువే ఇచ్చాం..!

- విస్తీర్ణం తగ్గినా ఎరువుల కొరత ఎలాగొచ్చింది
- ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్న
- డిఆర్‌సి సమావేశంలో చర్చ

సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

'జిల్లాలో సాగు విస్తీర్ణం తగ్గినా... ఎరువుల కొరత ఎలాగొస్తోంది.' అని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులను ప్రశ్నించారు. ప్రాంతాల వారీగా కేటాయింపుల్లో లోపాలు జరిగినట్టుయని వాటిని గుర్తించి సమస్యలేకుండా చేయాలని ఆదేశించారు. జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశం(డిఆర్‌సి) సోమవారం సాయంత్రం జెడ్పీలో జరిగింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి టిజి.భరత్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. మొదట వ్యవసాయ శాఖపై సమీక్ష జరిగింది. జూన్, జులైలో నెలకొన్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. ఇటువంటి పరిస్థితుల్లో గతేడాది కంటే ఐదు వేల మెట్రిక్ టన్నుల యూరియా ఎక్కువే జిల్లాకు వచ్చినా ఎందుకు సమస్య వస్తోందని అధికారులను ప్రశ్నించారు. కేటాయింపులపై పున:పరిశీలన చేసి రైతులకు ఎక్కడా ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజన్‌లో సరైన వర్షాలు లేని కారణంగా సాగు విస్తీర్ణం తగ్గగా ప్రత్యామ్నాయం చర్యలు ఏమి తీసుకున్నారని అడిగారు. ఇప్పటికే ప్రత్యామ్నాయంగా జొన్నలు, కొర్రలు, ఉలవలు ప్రత్యామ్నాయ విత్తనాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసియున్నామని జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ వివరనిచ్చారు. యూరియాను బలమున్న వారికే కేటాయించారని, సామాన్యులకు దొరకడం లేదని ఎమ్మెల్సీ శివరామిరెడ్డి తెలిపారు. హంద్రీనీవా వెడల్పు పనులను వంద రోజుల్లో పూర్తి చేసి అదనంగా నీళ్ల తీసుకొస్తున్నామని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. త్వరితగతిన పూర్తి చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ పేరూరు ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభానికి ముందు భూసేకరణకు నిధులు కేటాయించాలని కోరారు. 36 బి పనులకు నిధులు కేటాయించాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు అడిగారు. జీడిపల్లి రిజర్వాయర్ నిలువ సామర్థ్యాన్ని నాలుగు టిఎంసిలకు పెంచితే అందరికీ ఉపయోగపడుతుందని ఎమ్మెల్సీ శివరామిరెడ్డి సూచించారు. అదే విధంగా జీడిపల్లి గ్రామంలో ముంపు నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని కోరారు. మడకశిర బ్రాంచ్ కెనాల్‌కు నీళ్ల ఇవ్వాలని హిందూపురం ఎంపి బికె.పార్థసారథి కోరారు. ఎపి ఎంఐపి శాఖ గతేడాది రికార్డు స్థాయిలో డ్రిప్‌ను రైతులకు అందజేసామని, దేశంలోనే జిల్లా రెండవ స్థానమని ఎపిఎంఐపి పీడీ రఘునాథరెడ్డి తెలిపారు. దీనిపై మంత్రి కేశవ్ స్పందిస్తూ రెండవ స్థానం వచ్చినా ఈ విషయాన్ని జిల్లా ప్రజలకు తెలియజేసే ప్రయత్నం చేశారని అధికారులను ప్రశ్నించారు. ఇంత పురోగతిని ప్రజలకు చెప్పకపోవడం సరైంది కాదని అన్నారు. అధికారుల పనితీరుపై ప్రభుత్వం కీ ఫార్ఫార్మెన్స్ ఇండికేటర్స్ సెంటర్ ఆధారంగానే లెక్కించడం జరుగుతుందన్నారు. దానికి అనుగుణంగా పనితీరు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. వికలాంగుల పింఛన్ల తొలగింపు వల్ల చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ సమావేశం దృష్టి తీసుకొచ్చింది. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ నోటీసులిచ్చినంత మాత్రావే ఇచ్చారని, వారు ధ్రువీకరించుకుంటే తొలగింపు ఉండదని చెప్పారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎంపి బికె.పార్థసారధి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, బండారు శ్రావణి, గుమ్మనూరు జయరాం, సురేంద్రబాబు, ఎడిసిసి బ్యాంకు ఛైర్మన్ కేశవరెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మన్ నెట్టెం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు, కూలీలను ఆదుకోండి : సిపిఎం

జిల్లా రైతాంగాన్ని అదుకోవడానికి ప్రత్యామ్నాయా ప్రణాళిక ప్రకటించి రైతులు, కూలీలను ఆదుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి టిజి.భరత్‌ను సిపిఎం బృందం కోరింది. సోమవారం నాడు డిఆర్‌సి సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప మాట్లాడతూ రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రత్యామ్నాయ విత్తనాలు ఉచితంగా ఇవ్వాలన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం ఇచ్చి అదుకోవాలి. రైతులకు అవసరమైన మేరకు యూరియాను అందించాలన్నారు. బ్లాక్ లో అమ్ముతున్నవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. 2023,24 ఖరీఫ్ రబీలో పెండింగ్‌లో ఉన్న ఇన్‌పుట్ సబ్సిడీ ప్రకటించాలని కోరారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, వంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పంటల సాగుకు సకాలంలో అయకట్టుకు నీరు విడుదల చేసి రైతాంగాన్ని అదుకోవాలన్నారు. హంద్రీనీవా పిల్ల కాలువలు పూర్తి చేసి ప్రతి ఎకరాకూ సాగునీరు ఇవ్వాలన్నారు. కూడేరు మండలం కొర్రకోడు గ్రామం వద్ద 11-100 టిఎంసిల సామర్థ్యంతో నిర్మించిన జలాశయానికి అవసరమైన భూసేకరణ జరిపి పూర్తి సామర్థ్యంతో నీటిని నిలువ చేయాలను కోరారు. ఉంతకల్లు జలాశయ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలన్నారు. ఉపాధి పనులు పెంచి, పెండింగ్ కూలి వేతనాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. రైతులు, ప్రజలకు నష్టదాయకంగా ఉన్న స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య, వి.రామిరెడ్డి, ఆర్.చంద్రశేఖర్ రెడ్డి, ఎం.కృష్ణమూర్తి, రైతుసంఘం నాయకులు బిహెచ్.రాయుడు, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పాలన పేరుతో కోతలా..?

- పింఛన్ల తొలగింపుపై వికలాంగుల ఆగ్రహం
- ఎన్‌పిఆర్‌డి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కూటమి ప్రభుత్వం ఓ వైపు సంక్షేమ పాలన అంటూ గొప్పలు చెబుతూ మరో వైపు వికలాంగుల పింఛన్లను తొలగించడం దేనికి నిదర్శనం అని ఎన్‌పిఆర్‌డి నాయకులు ప్రశ్నించారు. జిల్లాలో తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పిఆర్‌డి) ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. వికలాంగులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు బైటాయించి నిరసన తెలిపారు. అనంతరం మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌పిఆర్‌డి జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్.రామయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లపై ఆధారపడి వికలాంగుల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని చెప్పారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం పరిశీలన పేరుతో చాలా మంది అర్హులైన వికలాంగుల పింఛన్లను తొలగిస్తూ నోటీసులు ఇచ్చారన్నారు. వికలాంగులు గుర్తింపు సర్టిఫికెట్ మంజూరుకు సదరం క్యాంపుల పేరుతో ప్రయివేటు డాక్టర్లకు ఈ పనిని అప్పగించడం సరికాదన్నారు. సదరం క్యాంపుల్లో దళారులు ప్రవేశించి వేలాది రూపాయలు వికలాంగుల నుంచి అక్రమంగా తీసుకుంటున్నారని చెప్పారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో సదరం క్యాంపులు నిర్వహించి, పాత సర్టిఫికెట్లు ఆధారంగా అందరికీ పింఛన్ కొనసాగించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలన అంటూ గొప్పలు చెబుతూ ఇలా పింఛన్లు తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల్లో అధికారం కోసం విచ్చలవిడిగా హామీలిచ్చి నేడు హామీలు అమలు చేయకుండా ఉన్న పింఛన్లను తొలగించడం సరికాదన్నారు. ప్రభుత్వం తొలగించిన పింఛన్లు అన్నింటినీ పునరుద్ధరించకపోతే వికలాంగులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిఆర్డఇ జిల్లా నాయకులు మోహన్, రాము, ఎర్రిస్వామి, వికలాంగులు పాల్గొన్నారు.

పోలీస్ కానిస్టేబుళ్ల సర్టిఫికెట్ల పరిశీలన

డిటిసిలో జరుగుతున్న సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం

ప్రజాశక్తి-అనంతపురం

ఇటీవల పోలీసు ఉద్యోగాలకు అర్హత సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం సజావుగా సాగింది. సివిల్, ఏపీఎస్పీ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్లను సోమవారం నాడు జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో పరిశీలించారు. ఎస్పీ పి.జగదీష్ పర్యవేక్షణలో డీపీవో సిబ్బంది పరిశీలన చేశారు. జిల్లాలో సివిల్, ఏపీఎస్పీ విభాగాలకు ఎంపికైన మొత్తం 488 మంది అభ్యర్థులు వెరిఫికేషన్ ప్రక్రియకు హాజరవ్వాల్సి ఉండగా 470 మంది హాజరయ్యారు. 18 మంది గైర్హాజరయ్యారు. సివిల్ -278 మంది గాను 266, ఎపిఎస్పి- 210 మందికి గానూ 204 మంది హాజరయ్యారు. పది కౌంటర్ల ద్వారా పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. అభ్యర్థుల విద్యార్హతలు, క్రీడా సర్టిఫికెట్లు, కేటగిరీకి సంబంధించిన ధ్రువపత్రాలన్నింటినీ పారదర్శకంగా పరిశీలించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఏవో రవిరాంనాయక్, సూపరింటెండెంట్ గోపి, డీపీవో సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన : మెట్టు

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందని నియోజకవర్గ వైసిపి సమన్వ యకర్త మెట్టు గోవిందరెడ్డి విమర్శించారు. ఆయన సోమవారం సాయంత్రం పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వర్షాల వల్ల కణేకల్, బొమ్మనహాల్ మండలాల్లో పంటలు నష్టపోయిన రైతులకు నాలుగు నెలలైనా పరిహారం అందలేదని, ఇస్తారో, లేదో రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. తుంగభద్ర ఎగువ కాలవ కింద 31 వేల ఎకరాల్లో వరి పంట సాగు చేశారని, కనీసం వారికి 60 వేల బస్తాల యూరియా అవసరం కాగా ఏ ఒక్క రైతుకు సరఫరా చేయడం లేదన్నారు. కానీ కణేకల్ మండలంలోని బెనికల్లు, ఎర్రగుంట గ్రామాల్లో టిడిపి నాయకుల గోదాముల్లో పెద్దఎత్తున యూరియా బస్తాలు నిల్వ ఉంచి కేవలం టిడిపికి చెందిన వారికి మాత్రమే పంపిణీ చేస్తున్నట్లు ఆరోపించారు. ఇకనైనా రైతులందరికీ అవసరం మేరకు వెంటనే యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గతేడాది, ఈ ఏడాదికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రైతులకు రూ. 20వేల చొప్పున పంట నష్ట పరిహారం చెల్లించాల్సి ఉండగా కేంద్రం వాటా రూ. 6వేలు, రాష్ట్రం వాటా రూ. 5 వేలు మాత్రమే చెల్లించారని మండిపడ్డారు. నియోజకవర్గంలో సుమారు వెయ్యి మంది వికలాంగుల పింఛన్లు రద్దు చేశారని ధ్వజమెత్తారు. తొలగించిన పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలని, లేనిచో వైసిపి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారెన్న, నాయకులు పొరాలు శివ, మేకల శ్రీనివాసులు, రామాంజనేయులు, రవీంద్రారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రామిరెడ్డి, బషీర్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య, భోజనం అందించాలి

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

విద్యార్థులకు నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం అందించాలని స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసులు సూచించారు. ఆయన సోమవారం మండలంలోని పొబ్బర్లపల్లి ఎంపియుపి పాఠశాలను సందర్శించారు. పాఠశాల పరిశుభ్రత, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. కాసేపు విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల సాంకేతిక విద్యా పరిజ్ఞానాన్ని పరీక్షించారు. విద్యార్థులకు రుచి, శుశికరమైన భోజనం వడ్డించాలన్నారు. విద్యార్థులను క్రీడల్లోనూ ప్రోత్సహించాలని సూచించారు. ఆయన వెంట హెచ్‌ఎం విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

'డిగ్రీ'లో అడ్మిషన్లకు నేడే ఆఖరు : ప్రిన్సిపల్

కళ్యాణదుర్గం రూరల్ : పట్టణంలోని ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 26వ తేదీనే(మంగళవారం) చివరి రోజు అని ప్రిన్సిపల్ డా. పి.హర్షలత తెలిపారు. కావున ఆసక్తి అర్హత ఉన్న విద్యార్థులు కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు. వెబ్ ఆప్షన్స్ కూడా ఈ నెల 28వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు.

అర్జీలపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పిజిఆర్ఎస్‌లో అందించే అర్జీల పరిష్కారంపై నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో జిల్లా నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో 516 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం, డివిజన్, మండల స్థాయిలో పిజిఆర్ఎస్‌లో ప్రజలు అందించే అర్జీల పరిష్కారంపై ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే చర్యలు చేపట్టాలన్నారు. ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తప్పని సరిగా పాల్గొనాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోలతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శ్రీరామిరెడ్డి కార్మికులకు వేతనాలు చెల్లించాలి

కలెక్టర్‌కు సిఐటియు వినతి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

నీలకంఠాపురం శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా పథకంలో పనిచేస్తున్న కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ వి.వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సార్ ఇన్ఫ్రా సంస్థ కాంట్రాక్టర్ శివారెడ్డి 2023 డిసెంబర్ నెల బకాయి వేతనాలు ఫేస్ ఫోర్ కార్మికులకు చెల్లించాలన్నారు. శివశంకర్‌రెడ్డి కాంట్రాక్టర్ ఫేస్ ఫోర్ కార్మికులకు 2024 జనవరి నెల బకాయి వేతనాలు చెల్లించాలన్నారు ట్రంక్ లైన్, బెలుగుప్ప కార్మికులకు పీఎఫ్, 23 నెలల బకాయిలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామిరెడ్డి కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎర్రిస్వామి, కార్యదర్శి జి రాము, కోశాధికారి వన్నూరుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా ఇవ్వాలని వినతి

అనంతపురం కలెక్టరేట్ : జిల్లాలో రైతులందరికీ అవసరమైన యూరియా సరఫరా చేసి పంటలను కాపాడాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు, వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి టీజీ భరత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నిరకాల ఎరువులు రైతు సేవాకేంద్రాలకు 90 శాతం కేటాయించి 10శాతం మాత్రమే ఫర్టిలైజర్ షాపులకు కేటాయించాలన్నారు. జిల్లాలో పరిశ్రమలు స్థాపన, సోలార్ విండ్ పవర్ హైవేల పేరుతో ప్రభుత్వాలు సేకరిస్తున్న రైతుల భూములకు 2013 భూ సేకరణ చట్టం అమలు చేసి పరిహారం అందజేయాలలన్నారు.

దేవాదాయ భూములు సాగు చేస్తున్న కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని కోరుతూ ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. బాల రంగయ్య, జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి ఆధ్వర్యంలో మంత్రికి వినతిపత్రం అందజేశారు.

విద్యారంగ సమస్యలపై కూటమి నిర్లక్ష్యం

- యువగళం హామీలను అమలు చేయండి
- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్
- కలెక్టరేట్ వద్ద ధర్నా

అనంతపురం కలెక్టరేట్ వద్ద విద్యార్థులతో కలిసి ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

విద్యారంగంలో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని యువగళం, ఎన్నికల హామీలను ఇచ్చిన కూటమి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న వాటి పరిష్కారంపై దృష్టి సారించడం లేదని ఎస్ఎఫ్ఐ నాయకులు విమర్శించారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి కలెక్టరేట్ వద్ద సోమవారం ఉదయం ధర్నా నిర్వహించారు. సంగమేష్ సర్కిల్ నుంచి విద్యార్థులతో కలిసి ర్యాలీగా వచ్చి కలెక్టరేట్ వద్ద బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గిరి, ఓతురు పరమేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా రెండు సంవత్సరాలు కావస్తున్నా విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించడంపై దృష్టి సారించలేదన్నారు. ఎన్నికల సందర్భంగా యువగళం పాదయాత్రలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి రూ.6,400 కోట్ల తక్షణమే విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి 2సంవత్సరాలు కావస్తున్నా ఈ హామీ అమలుకు నోచుకోలేదన్నారు. సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ చాలా దౌర్భాగ్యంగా ఉందన్నారు. విద్యార్థులకు హాస్టళ్లలో కనీస మౌలిక సదుపాయలు కల్పించడం లేదన్నారు. ట్రంకు పెట్టెలు, బెడ్ షీట్లు, దోమతెరలు ఇతర అవసరమైన వస్తువులు ప్రభుత్వం సరఫరా చేయలేదన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా ప్రతి హాస్టల్ విద్యార్థికీ నెలకు రూ.3వేల మెస్ బిల్లులు ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 77ను రద్దుచేసి పీజీ విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని కోరారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఎయిడెడ్ విద్యాసంస్థలను పరిరక్షించాలన్నారు. కేజీ నుంచి పీజీ దాకా చదువుతున్న విద్యార్థులందరికీ ఉచితంగా బస్సు పాస్‌లు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న పీడీ పోస్టులు భర్తీ చేయాలన్నారు. డిగ్రీ విధానంలో మేజర్, మైనర్ విధానం, ఇంటెన్సివ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ వినోద్ కుమార్‌ను కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వైటిసి.రమేష్, ఉపాధ్యక్షుడు సూర్యప్రకాష్, సహాయ కార్యదర్శి అరుణ్ రషీద్, నవీన్ యాదవ్, జిల్లా కమిటీ సభ్యులు సోము, సాయి, సోము, విజయ్, నాగభూషణ్, రాజేష్, నాయకులు పవన్, ధనంజయ్, బాలాజీ, మహేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీని బలోపేతం చేద్దాం

ప్రజాశక్తి-కుందుర్పి

మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దామని ఆ పార్టీ మండల కన్వీనర్ జి.బొజ్జప్ప పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి పాటు పడాలన్నారు. డిసిసి అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల నూతన కమిటీలను ఏర్పాటుచేశామన్నారు. వారికి సోమవారం జిల్లా అధ్యక్షులు నియామక పత్రాలు అందజేశారు. మండల నూతన అధ్యక్షులుగా జి.బొజ్జప్ప, ఉపాధ్యక్షులుగా బి.హనుమంత రాయుడు, పట్టణ అధ్యక్షులుగా కె.హనుమంతరెడ్డి, డిసిసి కార్యదర్శిగా వైహెచ్.రామాంజనేయులు, కుందుర్పి, శెట్టూరు, కంబదూరు బి.బ్లాక్ అధ్యక్షులుగా గౌని తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శిగా అపిలేపల్లి మారుతి, కార్యదర్శిగా నిజవల్లి గోపాల్, మైనారిటీ సెల్ అధ్యక్షులుగా రోషన్‌సాబ్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా హెచ్.అంజనప్ప, మహిళా అధ్యక్షురాలిగా పి. పార్వతమ్మ, బిసి సెల్ అధ్యక్షులుగా నిజవల్లి రామన్న, నిజవల్లి గ్రామ పంచాయితీ అధ్యక్షులుగా హనుమంతరాయుడు, కిసాన్ సెల్ అధ్యక్షులుగా ఎం.చంద్రశేఖర్ నియమితులయ్యారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలోని బొమ్మనహాల్, శ్రీధరఘట్ట, ఉద్దేహాల్ గ్రామాల్లో నిర్వహిస్తున్న రసాయన ఎరు వులు, క్రిమిసంహారక మందుల దుకాణాలను సోమవారం విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. విజి లెన్స్ సిఐ జమీల్‌బాషా మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేసిన యూరియాను పక్కదారి పట్టించినా, అధిక ధరకు విక్రయించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే రసాయన ఎరువుల స్టాక్, రికార్డులను పరిశీలించారు. తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి సాయికుమార్, వాసుప్రకాష్ సిబ్బంది ఉన్నారు.

వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోండి

ప్రజాశక్తి-డి.హీరేహాల్

గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించుకో వాలని రూరల్ సిఐ వెంకటరమణ సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం మండలంలోని వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. చవితి వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం ఊరేగింపులో డిజె నిషేధం అన్నారు. ఘర్షణలు, కొట్లాటలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో తహాశీల్దార్ శ్రీనివాసులు, ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో వివిధ శాఖల అధికారులతో ముఖ్యమంత్రి పర్యటనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూపర్ - 6 సూపర్ హిట్ పేరుతో నిర్వహించే ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొంటారన్నారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని చర్యలూ సమర్థవంతంగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమ ఏర్పాట్లకు సంబంధించి జాయింట్ కలెక్టర్ ఇన్‌ఛార్జిగా ఉంటారన్నారు. సీఎం పర్యటనకు సంబంధించి కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఇందుకు డిఆర్ఒ ఇన్‌ఛార్జిగా ఉండాలన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు స్థల పరిశీలన

వచ్చే నెల మొదటి వారంలో ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన స్థలాన్ని అధికారులు పరిశీలించారు. సోమవారం నాడు కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్, ఎస్పీ వి.జగదీష్‌లు ఎస్కె యూనివర్సిటీ, రాప్తాడు మండల కేంద్రం వద్ద స్థలాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి పర్యటనలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనే వీలుగా అనంతపురం పట్టణానికి దగ్గరలో మరికొన్ని చోట్ల అవసరమైన స్థలాన్ని పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో కేశవనాయుడు, డీఎస్పీ వెంకటేశులు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల తహాశీల్దార్లు మోహన్ రావు, విజయకుమారి, ఎస్ఐ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఎస్కెయు వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి
www.prajasakti.com

సిఐటియు తాడిపత్రి కమిటీ ఎన్నిక

సిఐటియు తాడిపత్రి కమిటీ సభ్యులు

తాడిపత్రి : సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్రకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు నాగభూషణం ఆధ్వర్యంలో తాడిపత్రి సిఐటియు పట్టణ నూతన కమిటీ ఏర్పాటైంది. పట్టణ అధ్యక్షులుగా ఉమాగౌడ్, కార్యదర్శిగా నరసింహారెడ్డి, కోశాధికారిగా హనుమంతురెడ్డి, ఉపాధ్యక్షురాలుగా జ్యోతిలత, రమాదేవి, రాధిక, సహాయ కార్యదర్శులుగా శంకరమ్మ, రామకృష్ణ, శంకర్‌ను ఎన్నుకున్నారు.

ఫారిన్ లాంగ్వేజెస్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-అనంతపురం

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని ఉపకులపతి ఛాంబర్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా కోర్సులు ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్ పరీక్ష ఫలితాలను ఉపకులపతి బి.అనిత సోమవారం విడుదల చేశారు. ఫ్రెంచ్ కోర్సులో 20, జర్మన్ కోర్సులో 19, స్పానిష్ కోర్సులో 16 ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ రమేష్‌బాబు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ శ్రీరాములనాయక్, ఆర్డీటీ ఫారిన్ లాంగ్వేజెస్ ప్రిన్సిపాల్ వి.గీతాంజలి, ఆర్డీటీ ఎడ్యుకేషన్ విభాగం మోహన్‌మురళి, ఫారిన్ లాంగ్వేజెస్ డైరెక్టర్ జోష్ యాంటినో, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ కె.రామ్‌గోపాల్, ఎగ్జామినేషన్ సెక్షన్ ప్రతినిధి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

అర్హులైన వికలాంగులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిసి రాములు డిమాండ్ చేశారు. సోమవారం భారతీయ భీమసేన వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ధర్నాకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కూడా అర్హులైన వికలాంగులకు పింఛన్లు ఇవ్వకుండా అన్యాయం చేశారన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా రీ వెరిఫికేషన్‌లో క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

గణేశ్ ఉత్సవాలు శాంతియుతంగా చేసుకోవాలి : ఎఎస్పీ

మాట్లాడుతున్న ఎఎస్పీ రోహిత్‌కుమార్

పెద్దవడుగూరు : వినాయక చవితి ఉత్సవాలను ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎఎస్పీ రోహిత్‌కుమార్‌చౌదరి సూచించారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక ప్రతిమలను ఏర్పాటు చేయాలనుకునే వారు ముందుగా సమాచారం అందించాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలనాన్రు. శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రిషిత పబ్లిక్ స్కూల్ వద్ద బ్రిడ్జి నిర్మించాలి

కమిషనర్‌కు సిపిఎం నేతల వినతి

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

తపోవనం నుంచి నీలిమా సర్కిల్‌కు వెళ్లే దారిలో రిషిత పబ్లిక్ స్కూల్ వద్ద నూతన బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి, నగర కార్యదర్శివర్గ సభ్యులు ప్రకాష్, వెంకటనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సిపిఎం ఆధ్వర్యంలో కమిషనర్ బాలస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపోవనం నుంచి శాంతినగర్‌కు వెళ్లేదారిలో ప్రధాన రహదారి అధ్వానంగా మారిందన్నారు. ఈ రహదారిలో నడిమివంక వద్ద బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుని ప్రమాద భరితంగా మారిందన్నారు. అంతేగాకుండా వర్షాలు కురిసినప్పుడు నడిమివంక నుంచి బురద నీళ్లు దిగువ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదల ఇళ్లల్లోకి చేరి తీవ్ర దుర్గంధం వెదజల్లడంతోపాటు పాములు, విష కీటకాలు ఇళ్లల్లోకి వస్తున్నాయన్నారు. ఈ సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో అనేకమార్లు ఆందోళనలు చేసినా పట్టించుకోలేదన్నారు. దీంతో ఈనెల 17వ తేదీ నుంచి ఐదు రోజులు పాటు రిలే నిరాహార దీక్షలు, రాస్తారోకో చేసిన విషయం తెలిసిందే అన్నారు. ఈ సందర్భంగా దీక్షల వద్దకు డిఇఇ నరసింహ వచ్చి రెండు రోజుల్లో బ్రిడ్జికి సైడ్ వాల్ నిర్మిస్తామని, వినాయక చవితి పండుగ తర్వాత రోడ్డు పనులు చేస్తామని హామీ ఇచ్చార న్నారు. కావున వెంటనే ఆయా పనులు చేపట్టాలని కోరారు. ఇందుకు స్పందించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసులు, సిపిఎం నగర కార్యవర్గ సభ్యులు రాజు, ఎర్రిస్వామి, ఇర్ఫాన్, తిరుమలేశు, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

వరుస చోరీలతో బెంబేలు

హడలెత్తుతున్న రైతులు, ప్రజలు

ప్రజాశక్తి-పుట్లూరు

బీరువాను పగులగొట్టిన దొంగలు

మండలంలో రెండు వారాల నుంచి వరుస చోరీలు జరుగుతుండడంతో మండ లంలోని రైతులు ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రెండు వారాల క్రితం కోమటికుంట్ల గ్రామంలో మహిళ ఇంటి ముందు కళ్లాపి చల్లుతుండగా గుర్తు తెలియని దుండగులు మెడలోని గొలుసు లాక్కెళ్లిన విషయం తెలిసిందే. అలాగే మండల కేంద్రంలో వారం క్రితం అంగడిలో నగదు చోరీకి గురైంది. సోమవారం కూడా మండల కేంద్రంలోని తలారి బాలన్న ఇంట్లో రెండు జతల కమ్మలు, రెండు చేతి ఉంగరాలు, 8 గ్రాముల బంగారు గొలుసు, 25 తులాల వెండి కాళ్ల గొలుసులు అపహరించారు. ఆయా ఘటనలపై ఇప్పటికే బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు కూడా చేశారు. వీటితోపాటు మండలంలోని పొలాలు, తోటల్లో కేబుల్ వైర్లు, డ్రిప్పు వైర్లు చోరీలకు గురవుతున్నాయి. నియంత్రించాల్సిన పోలీసులు ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. మండలంలో వారానికి ఎక్కడ ఒకచోట చోరీలు జరుగుతుండడంతో మండలంలోని ప్రజలు, రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి చోరీలను అరికట్టాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

నైపుణ్యాలుంటే ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి-రాప్తాడు

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్‌విఐటి కళాశాల గవర్నరింగ్ బాడీ సభ్యులు వి.వేణుగోపాల్‌రెడ్డి

విద్యార్థుల్లో నైపుణ్యాలు ఉంటే ఉద్యోగాలు వెతుక్కుంటూ వస్తాయని ఎస్‌విఐటి కళాశాల గవర్నరింగ్ బాడీ సభ్యులు వి.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని హంపాపురం సమీపంలో ఉన్న ఎస్‌విఐటి కళాశాలలో మొదటి సంవత్సరం బిటెక్‌లో చేరిన విద్యార్థుల కోసం కళాశాల కరస్పాండెంట్ విబిఆర్ శర్మ, ఛైర్మన్ బివి కృష్ణారెడ్డి, వైస్‌ఛైర్మన్ వెన్నపూస రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో 'ఒరియంటేషన్ డే' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే భవిష్యత్తులో విశేషమైన విజయాలు సాధించవచ్చని సూచించారు. ఇందుకు క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్య నిర్దేశంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఐటి కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ వెన్నపూస రమాకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ టి.విష్ణువర్ధన్, హెచ్‌అండ్‌ఎస్ విభాగాధిపతి ఎ.చంద్రబాబు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న అతిథులు

815 మెట్రిక్ టన్నుల ఇఫ్కో ఎరువులు రాక

అనంతపురం : 815 మెట్రిక్ టన్నుల ఎరువులు సోమవారం జిల్లాలోని ప్రసన్నాయపల్లి రేక్ పాయింట్‌కు వచ్చినట్లు ఎడిఎ అల్తాఫ్ అలీఖాన్ తెలిపారు. ఇందులో డిఎపి 815 మెట్రిక్ టన్నులు, 20:20:0:13 మెట్రిక్ టన్నులు రాగా మార్క్‌ఫెడ్‌కు డిఎపి 500 మెట్రిక్ టన్నులు, ప్రయివేట్ డీలర్లకు 315 టన్నులు, 20:20:0:13 ఎరువు 207 టన్నులు కేటాయించినట్లు తెలిపారు.

పెన్షనర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

గుత్తి : ఎపి రాష్ట్ర పెన్షనర్ల గుత్తి తాలూకా నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. సోమవారం పట్టణంలోని పెన్షనర్ల భవనంలో ఎన్నికల అధికారి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.ప్రభాకర్, జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బి.పెద్దన్న గౌడ్, శీలా జయరామప్ప ఆధ్వర్యంలో పెన్షనర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం గుత్తి తాలూకా అధ్యక్షులుగా కె.అబూబకర్, సహాధ్యక్షులు స్వర్ణాంబ, ఉపాధ్యక్షులు బి.షేక్షావలి, డిపి ఫక్రుద్దీన్, ఎస్.మహబూబ్‌బాషా, ఆర్.స్వామిదాస్, డి.విజయలక్ష్మి, కార్యదర్శి ఎం.రామ్మోహన్, కోశాధికారి జెన్నే కుళ్లాయిబాబు, సంయుక్త కార్యదర్శులు ఆర్.లక్ష్మీనారాయణరెడ్డి, కె.హాసన్‌అహ్మద్, బి.దేవదాసు, ఎస్.వెంకటేశులు, ఎం.వెంకటసుబ్బమ్మ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎపి రాష్ట్ర పెన్షనర్ల సంఘం జిల్లా నాయకులు కిష్టప్ప, అనంతయ్య, వరదరాజులు, తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

అనంతపురం : సాయి ట్రస్టు ఆధ్వర్యంలో మున్సిపల్ కాంప్లెక్స్‌లోని కుబేర పూజ స్టోర్ వద్ద సోమవారం మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. తొలుత దేవరకొండ బాలాజీశర్మ వినాయక ప్రతిమలకు పూజలు చేశారు. ఈ సందర్భంగా సాయి ట్రస్టు వ్యవస్థాపకులు విజయ సాయికుమార్ మాట్లాడుతూ మనిషి నిలువెత్తు ధనాన్ని సంపాదించినా అనుభవించడానికి ఆరోగ్యం అవసరమన్నారు. ఆరోగ్యం లేకపోతే అంతా వర్థ్యం అన్నారు. మానవ మనుగడ కొనసాగాలంటే పర్యావరణ పరిరక్షణ ఎంతో ముఖ్యన్నారు. కావున ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలన్నారు. తాను 20ఏళ్లుగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్టు సభ్యులు రాఘవేంద్ర, సంస్కార భారతి లక్ష్మి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్ అందజేత

బెలుగుప్ప : మండల పరిధిలోని హనుమిరెడ్డిపల్లి, విరుపాలపల్లి పాఠశాలల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుడు వరద అర్జున్ ఎన్ఎంఎంఎస్ మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌మూర్తి, విరుపాపల్లి ప్రధానోపాధ్యాయులు మహబూబ్‌ఖాన్, ఉపాధ్యాయులు మధుసూదన్‌రావు, రమేష్, హుస్సేన్‌పీరా, మహమ్మద్ అలీ, యల్లప్ప, వన్నూరుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

యాడికి : సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు పరమేశ్వర్, సాయి సుమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సెక్టార్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం కావున సూపర్‌వైజర్లు ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పిలు గ్రామాల్లో అప్రమత్తంగా ఉంటూ జ్వర బాధితులను గుర్తించాలన్నారు. రోజూ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వే చేయడంతోపాటు బాధితులకు రక్తపూతలను తీసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ జుబేదా, మేల్ సూపర్‌వైజర్ రామ్‌ప్రసాద్‌గౌడ్, ఫిమేల్ సూపర్‌వైజర్ శోభ, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్లు పునరుద్ధరించాలి

గుంతకల్లు : రీసర్వే పేరుతో తొలగించిన, సవరించిన దివ్యాంగుల పింఛన్లను పునరుద్ధరించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి బి.సురేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, ఐఎఫ్‌టియు కమిటీ సభ్యులు రామ్‌దాస్, బాషా, నారాయణ, మస్తాన్, నాగార్జున, గోపీ, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వృద్ధులు, వికలాంగులకు రేషన్ పంపిణీ

పుట్లూరు : మండలంలోని వికలాంగులు, వృద్ధులకు నేటి నుంచి ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ బియ్యం పంపిణీ చేయాలని సిఎస్‌డిటి రాజా ఆయా డీలర్లకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేటి నుంచి 31వ తేదీ వరకూ వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకు వెళ్లి రేషన్ అందజేయాలన్నారు. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

యాడికి : రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఓబుళాపురం గ్రామానికి చెందిన బోయ వెంకటరాముడు కుటుంబానికి ప్రమాద బీమా చెక్కును సోమవారం అందించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉన్న ఎయిర్‌టెల్ ఆదిరెడ్డి సేవాకేంద్రంలో ఉన్న ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంకులో రూ.2 లక్షల చెక్కును ఎంపిడిఓ వీర్రాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎయిర్టెల్ జెడ్ ఎస్ఎం ఛత్రపతిరెడ్డి, టిఎం జగదీష్, జెడ్ఎం నవీన్‌శెట్టి, జెడ్ టిఎం సంపంగి శ్రీనివాసులు, సిజిఒ బాషా, ఆర్‌బిఎం విష్ణువర్ధన్, యాడికి మండల డిస్టిబ్యూటర్ ఆదిరెడ్డి, షణ్ముఖరెడ్డి, తాంద్ర విక్రమ్, మీసేవ జగదీష్, పెయ్యాల ప్రతాప్‌రెడ్డి, సెల్ పాయింట్ నిర్వాహకులు మారుతి, శ్రీకాంత్, చింతా నరేష్, గంగవరం రాజా, కోడూరు రాజారంగారెడ్డి, ఎయిర్టెల్ నిర్వాహకులు, యుగంధర్‌రెడ్డి, ఓబుళపతి, రంగనాథ్, బాలు, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

వినాయక ప్రతిమల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

పెద్దపప్పూరు : వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు ప్రతిమల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సిఐ రామసుబ్బయ్య సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీల నిర్వాహకులు అనుమతులు తీసుకోవడంతోపాటు నిబంధనలు పాటించాలన్నారు. అంతేగాకుండా ప్రతి ఒక్కరూ మతసామరస్యాన్ని పాటించాలన్నారు. ఈ సమావేశంలో ఎఎస్ఐలు అమానుల్లా, మహాదేవ, కానిస్టేబుళ్లు రాజు, విజయ్, కులశేఖర్‌రెడ్డి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వైద్యురాలికి గాయాలు

పెద్దవడుగూరు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విదులు నిర్వహిస్తున్న వైద్యురాలు పుష్పలత సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. 104 వైద్యసేవల నిమిత్తం మండలంలోని మొలకతాళ్ల గ్రామంలో విధులు ముగించుకుని పెద్దవడుగూరుకు ద్విచక్రవాహనంపై వస్తుండగా అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను 104 వాహనంలో చికిత్స కోసం పెద్దవడుగూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మెరుగైన వైద్యల కోసం అనంతపురం తరలించినట్లు ఆరోగ్య సూపర్‌వైజర్ శ్రీనివాసులు తెలిపారు.

భూతగాదాలో ఘర్షణ..ముగ్గురికి గాయాలు

ఆత్మకూరు : మండల పరిధిలో గోరిదిండ్ల గ్రామంలో ఓ పొలంలో తగాదాలో ఘర్షణ చోటు చేసుకుని ముగ్గురికి తీవ్రగాయాలు అయాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. భానుకోట గ్రామానికి చెందిన పెద్దక్క భర్త విభేదించి పుట్టింటికి వెళ్లింది. ఈనేపథ్యంలో ఆమె భర్త భూమిని పెద్దక్క మరిది వెంకటేష్ సాగు చేసుకునేవాడు. అయితే కొన్నేళ్ల తర్వాత భర్త ఊరికి వచ్చిన పెద్దక్క తన భర్త భూమి ఇవ్వాలని మరిదిని అడిగింది. దీంతో ఇది మా అన్న పొలం.. నేనే సాగులో ఉన్నా.. మీకు హక్కు లేదని వెంకటేష్ వాదనకు దిగాడు. గొడవ పెద్దదై పెద్దక్క తరపున వచ్చిన తమ్ముళ్లు రామ్‌దాస్, భూపతి, రఘుపై వెంకటేష్ దాడి చేశాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ లక్ష్మణరావు ఘటనా స్థలానికి చేరుకుని 108 ద్వారా అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

SURNAME CORRECTION

I Shaik Bar Khader Basha S/o Shaik Dastagiri Residing 19-6-205-123, Bhagya Nagar Anantapur (Dist) 515001(AP) Hearby state that my Surname and my Father name Wrongly printed in my **OLD Passport no: M3400533 as Shaik Khader Basha S/o Shaik Dasthagiri** Henceforth I am being called as **Shaik Bar Khader Basha** for all Purposes.

NAME CORRECTION

I S REDDY BOO W/o Shaik Bar Khadar Basha Residing at 19-6-205-123, Bhagya Nagar, Anantapur (Dist) 515001(AP) Hearby state that my name Wrongly printed in my OLD **Passport no: E5344719 as Shaik Reddy Bee.** Henceforth I am being called as **S Reddy Boo** for all Purposes.

MISSING

I borrowed money from Mr. Sareddy Bhaskar Reddy by giving Axis bank check Nos. **198460, 461 and 462** and promissory note. After repayment of the money he is saying that they are missing. If anyone found please call to **8309618336** to return the same.

మహారాజ శ్రీ తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S. No.406/2024
Between:
K.రామకృష్ణ S/o చిన్న వీరనారప్ప, D.No:1/14 కోనవారిపల్లి గ్రామము R.S కొండపురం మండలము, కడప జిల్లా ...వాది
ఎదిరి
P. రాజారమేష్ S/o భాస్కర్, టీచర్,D.No:3/799-15-2, కృష్ణాపురం, తాడిపత్రి టౌన్, అనంతపురం జిల్లా ...ప్రతివాది
ప్రతివాదికి దావా సమన్లు
పై దావాలో వాది తన ప్రనోటు భాకీ రాబట్టు కొనునిమిత్తము నీ పై దావా దాఖలు చేసియున్నాడు. పై విషయములో నీ హాజరు నిమిత్తము కోర్టువారు 15-09-2025న వాయిదా వేసియున్నారు పై తేదిన నీవు స్వయంగా కాని వకీలు ద్వారా పై కోర్టు ఎదుట ఉదయం 10:30 గంటలకు హాజరై అభ్యంతరములు తెలుపుకొనవచ్చును. లేని యడల నీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
సి.రమేష్‌నాథ్ రెడ్డి,
కె.శంకర్ రెడ్డి,
డి.శివరామకృష్ణ,
సి.నవీణ,
వాది తరపు న్యాయవాదులు,
తాడిపత్రి

IN THE COURT OF THE PRL.SENIOR CIVIL JUDGE ANANTHAPURAMU
S.O.P.No: 08/2025
Between:
Boya Ramesh Kumar S/o Boya Rajanna,, R/at D. No: 6-3-514, Maruthi Nagar, Anantapuramu ...Petitioner
AND
Nil.. ...Respondents
ప్రకటన
పై నెంబరు కేసులో బి.రాజన్న చనిపోయి నందువలన అతనికి రావలసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాంనగర్ అనంతపురం లో వున్న డిపాజిట్ మొత్తమును తీసుకొనుటకు పై కోర్టులో అతని వారసుడు అయిన అర్జీదారు వారసత్వపు సర్టిఫికెట్ కొరకు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరి కేసు 15-09-2025వ తేది ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు ఎవరికైనా అక్షేపణలు వున్నయెడల స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు అర్జీదారు పరంగా తీర్మానించెదరని తెల్పడమైనది.
SCHEDULE
1. State Bank of India Deposit, Account No: 62170483795 Rs. 25,000.00
2. Interest accrued on the above Deposit Rs. 54,529.00 Bank charges Less Rs. 5,359.00 Total Amount Rs. 74,170.00(Rupees Seventy-four thousand one hundred and seventy only
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
పులగల గంగప్ప, M.A., LLB,
అడ్వకేట్,DNO. 3-311,మారుతిపురం
S.K.U, అనంతపురం సెల్:9441576527

సొంత ఖర్చులతో పిల్ల కాలువల మరమ్మతులు

పుట్లూరు : మండల కేంద్రంలోని చెరువు నుంచి పంట పొలాలకు వెళ్లే పిల్ల కాలువలను రైతులు సొంత నిధులు వెచ్చించి మరమ్మతులు చేపట్టారు. కాలువల్లో మట్టి పడి పూడిపోవడంతో నీరు వచ్చేందుకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో పుట్లూరు, పి.చింతలపల్లి, తక్కల్లపల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాల రైతులు సొంత ఖర్చులు వెచ్చించి హిటాచీ ద్వారా కాలువల పూడికతీత పనులు చేపట్టారు.

అన్నిశాఖల అధికారులు హాజరుకావాలి

గుంతకల్లు రూరల్ : ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రతి మండల స్థాయి అధికారి తప్పనిసరిగా హాజరుకావాలని తహశీల్దార్ ఎస్.రమాదేవి సూచించారు. సోమవారం స్థానిక కార్యాలయంలో తహశీల్దార్ మాట్లాడుతూ తమ సమస్యలు విన్నవించేందుకు ప్రజలు కార్యాలయానికి వస్తుంటారన్నారు. వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై బాధ్యత లేకుండా వ్యవహరించడం మంచిది కాదన్నారు. అంతేగాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై కూడా దృష్టి సారించాలన్నారు.

28న సర్వసభ్య సమావేశం

గుమ్మఘట్ట : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 28వతేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, అన్నిశాఖల అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

దళితులపై దాడులు అరికట్టాలని వినతి

యల్లనూరు : మండలంలో వరుసగా చోటు చేసుకుంటున్న దళితులపై దాడులను అరికట్టాలని ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూజారి నరసింహ కోరారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బి.రాముకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకుడు బాల నరసింహములు, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూర్ సర్పంచికి సన్మానం

ఉరవకొండ : సర్పంచు సంవాద్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి అవార్డు సాధించిన వజ్రకరూరు సర్పంచు మోనాలిసాను సోమవారం అనంతపురంలోని కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో కలెక్టర్ వినోద్‌కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్‌రహార్, ఐసిడిఎస్ పీడీ నాగమణి, సిడిపిఒ బిఎన్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచు మోనాలిసాను సన్మానిస్తున్న కలెక్టర్

అర్హులైన వికలాంగులకు పింఛన్లను పునరుద్ధరించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.శ్రీనివాసులు

ప్రజాశక్తి-పామిడి

తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు, వికలాంగులు

నోటీసులు ఇచ్చిన వికలాంగులందరికీ పింఛన్లను పునరుద్ధరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు వికలాంగులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ ఎంపిడిఒ అశ్వర్థనాయుడు, పరిపాలన అధికారి హరినాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక మంది వికలాంగులకు అనర్హులుగా ప్రకటిస్తూ నోటీసులు జారీ చేయడం బాధాకరమన్నారు. మరికొందరికి వికలత్వం తగ్గించి పింఛన్లను మార్పు చేశారన్నారు. ఎదురూరు గ్రామంలో పుట్టకతోనే మూగ అయిన కె.రామాంజనేయులుకు నోటీసు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నోటీసులు ఇచ్చిన వికలాంగులందరికీ పింఛన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సాకే నాగరాజు, సిపిఎం సీనియర్ నాయకులు అనిమిరెడ్డి, మండల కార్యదర్శి మల్లేష్, ఐఎంఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు వంకరాజుకాలువ వెంకటేష్, రైతుసంఘం నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, ముత్యాలు, నరసింహులు, లక్ష్మన్న, వికలాంగులు పవన్, నారాయణరెడ్డి, జుబేదా, శివ, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్యపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలి

డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రామన్న

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

టవర్ క్లాక్ వద్ద నిరసన తెలియజేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

వచ్చేనెలలో ముఖ్య మంత్రి చంద్రబాబు జిల్లా పర్యటన సందర్భంగా నిరుద్యోగ సమస్య పరిష్కారంపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర జి.రామన్న, జిల్లా కార్యదర్శి కసాపురం రమేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టవర్‌క్లాక్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. ప్రధానంగా రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఎక్కడా ఉద్యోగాలు కల్పించిన పరిస్థితి లేదని విమర్శించారు. వందల పరిశ్రమలు.. రూ.లక్షల కోట్లతో పెట్టుబడులు పెడుతున్నామని ప్రచారం చేస్తున్నా.. ఆచరణలో శూన్యమన్నారు. జిల్లాలో అనేక మంది నిరుద్యోగులు ఉపాధి లేక వలసలు వెళ్తున్నారన్నారు. కావున జిల్లాలో వలసలు నివారించి ఉపాధి కల్పించే పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, నిరుద్యోగ భృతి అమలు చేయాలన్నారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో కరువు విలయతాండవం చేస్తోందన్నారు. రాయలసీమ రతనాల సీమగా మారడానికి కడపలో ఉక్కు పరిశ్రమ స్థాపించాలని డిమాండ్ చేశారు. త్వరలో జిల్లా పర్యటనకు రానున్న సిఎం చంద్రబాబు వాటిపై స్పష్టమైన వైఖరి ప్రకటిచంఆలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో యువతీ, యువకులను ఐక్యం చేసి ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నూరుల్లా, సురేంద్రబాబు, అశోక్, చరణ్, నెట్టికల్లు, నూర్‌బాషా, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

గుంతకల్లు మండలంలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీసుల సహకారంతో ఏవో లీలా వసుంధర ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా దుకాణాల్లో స్టాకు, రికార్డులను పరిశీలించారు. కెజిఎం ఆగ్రోస్‌లో విక్రయించిన దానికంటే ఎక్కువ నిల్వ ఉండటానికి పరిశీలించి రెండు టన్నుల యూరియా దిగుమతుల విక్రయాలను నిలిపివేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియా కృత్రిమ కొరత చూపి ఇతర ఎరువులను రైతులకు అంటగట్టడం మంచిది కాదన్నారు. అలా చేస్తున్నట్లు తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేగాకుండా ఎరువులను ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలన్నారు. ఈ తనిఖీల్లో సిఎస్‌డిటి సుబ్బలక్ష్మి, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నార్పల : మండలంలోని ఎరువుల దుకాణాల్లో రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు ఆకస్మింగా తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా తహశీల్దార్ అరుణకుమారి, మండల వ్యవసాయాధికారి సి.చెన్న వీరస్వామి సంయుక్తంగా దుకాణాల్లో తనిఖీలు చేపట్టి రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రసాద్, గ్రామ వ్యవసాయ అధికారి నరేష్, ఎరువుల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : మండల పరిధిలోని మిడుతూరులో ఉన్న మారుతీ ఫర్టిలైజర్ దుకాణాన్ని తహశీల్దార్ ఉషారాణి, మండల వ్యవసాయ అధికారి మునికృష్ణ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధరల పట్టికలను పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు.

అర్హుల పింఛన్లను పునరుద్ధరించాలని వినతులు

ప్రజాశక్తి-యల్లనూరు/పుట్లూరు/ నార్పల/ బుక్కరాయసముద్రం

అర్హులైన వారి పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలని వైసిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం యల్లనూరు, పుట్లూరు, నార్పల, బుక్కరాయసముద్రం మండలాల్లో వైసిపి నాయకులు ఆందోళనలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆయా తహశీల్దార్ కార్యాలయాల్లో తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంచానికి పరిమితమైన వారి పింఛన్‌లను తొలగించడం చాలా బాధాకరమన్నారు. అంతేగాకుండా కొంతమందికి పింఛన్లను మార్పు చేశారన్నారను. వెంటనే తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. యల్లనూరు మండలంలో వైసిపి మండల కన్వీనర్ శివశంకర్, నాయకులు విష్ణునారాయణ, భాస్కర్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, పుట్లూరు మండలంలో మండల కన్వీనర్ మహేశ్వరరెడ్డి, ఎంపిపి రాఘవరెడ్డి, సర్పంచులు మహేశ్వర్‌రెడ్డి, నాగభూషణ, రామాంజనరెడ్డి, నార్పల మండలంలో నార్పల సత్యనారాయణరెడ్డి, మండల కన్వీనర్ ఖాదర్ వలీఖాన్, జడ్పీ వైస్ చైర్మన్ వేదాంతం నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.